క్లుప్తంగా

లేబర్ కోడ్ రద్దుకు నిరసన



ఫిరంగిపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో ఆదివారం సీఐటీయూ, రైతు సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి మాట్లాడుతూ కార్మికులు పోరాడి గెలుచుకున్న 44 కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంటకు మద్దతు ధర కల్పించేలా చట్టం చేయాలని కోరారు. ప్రయివేటీకరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రహాం, కె.బాలయ్య, సామ్యూల్, శ్రావణ్ కుమార్, అశోక్, టి.రామారావు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



తాడేపల్లిరూరల్ : బ్రహ్మానందపురం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 54వ రోజుకు చేరుకున్నాయి. కార్మికుల పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్, ఏఐఎఫ్‌టీయూ నాయకులు కె.ఆదినారాయణ దీక్షా శిబిరాన్ని సందర్శించి, మద్దతు తెలిపారు. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయబద్ధంగా రావాల్సిన బకాయిలను వెంటనే యాజమాన్యం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎం.ఆశీర్వాదం, బి.సూరి, వై.సాంబయ్య, ఎస్.సుబ్బారావు, నవనీతం పాల్గొన్నారు.

కొబ్బరి బొండాల లారీ బోల్తా



ఫిరంగిపురం: ప్రమాదవశాత్తు కొబ్బరి బోండాల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిన ఘటన మండలంలోని మేరికపూడి గ్రామ శివారులో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గుంటూరు నుంచి నరసరావుపేటకు వెళ్తున్న లారీ మేరికపూడి గ్రామ శివారులో ప్రమాద వశాత్తు బోల్తా పడింది. లారీలో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాద వివరాలు నమోదు చేసుకున్నారు.

మంత్రి ఇలాఖాలో.. జోరుగా మద్యం విక్రయాలు

మంగళగిరి (తాడేపల్లిరూరల్): గణతంత్ర దినోత్సవం మంగళగిరి నియోజకవర్గంలో అపహాస్యమైంది. బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ఆదివారం ఉదయం ఒకవైపు జాతీయ జెండా ఆవిష్కరణలు జరుగుతుంటే.. మరోవైపు తెల్లవారుజాము నుంచే బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం నుంచి విక్రయాలు మరింత జోరందుకున్నాయి. మద్యం తాగొద్దనే నియమాన్ని మందుబాబులు పట్టించుకోలేదు. దీనిని నియంత్రించాల్సిన అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరించారు. బార్ అండ్ రెస్టారెంట్‌లు, వైన్ షాపుల సమీపంలో యజమానులు బ్లాక్‌లో మద్యం అమ్మకాలు చేపట్టారు. క్వార్టర్‌కి బాటిల్‌పై రూ.70 నుంచి రూ.100 అదనంగా వసూలు చేసి, విక్రయాలు సాగించారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో ఇలా మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయలేకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

గాయకులకు బహుమతుల ప్రదానం

తెనాలి: పట్టణానికి చెందిన శ్రీవెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తన బృందం ఆధ్వర్యంలో తిరుమలలో అన్నమయ్య సంకీర్తన గానం చేసిన 50 మంది సభ్యులకు ప్రోత్సాహం నిమిత్తం నగదు బహుమతి, జ్ఞాపికలను ఆదివారం పంపిణీ చేశారు. సంకీర్తన బృందం, దాతల సహకారంతో సాయంత్రం ఇక్కడి గీతామందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సంగీత గురువు కత్తివెంటి కమల చేతుల మీదుగా పంపిణీ చేశారు. గత నెల 27వ తేదీన తిరుమల ఆస్థానమండపంలో ఉదయం 10 గంటల్నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సంకీర్తన గానం చేసిన సభ్యులను ప్రోత్సహించటం మంచిదన్నారు. పిల్లలు, పెద్దల్లో భక్తిభావం పెరగటానికి, అన్నమయ్య సంకీర్తనల ప్రచారం నిమిత్తం ఈ కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకుడు కొండపి శ్రీనివాసరావు చెప్పారు. గుంటూరు చెందిన సంకీర్తన గురువు తురగా కళ్యాణి, సుధామాధవి, తెనాలికి చెందిన నందిరాజు ప్రసూనను సంస్థ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. గీతా మందిరం కార్యదర్శి రమేష్, ఈవీఎల్ అప్పారావు, గోపు నరేంద్ర, మాదల సత్యకుమారి, కటకం అన్నపూర్ణ, నంబూరి వినతి, వీరంశెట్టి రజని, లక్కరాజు కనకదుర్గ పాల్గొన్నారు. సంకీర్తన గురువు కొండపి వసుంధర పర్యవేక్షించారు.

దేశం మనదే.. తేజం మనదే..

దేశభక్తి ఉప్పొంగింది. మువ్వన్నెల జెండా సగర్వంగా విను వీధుల్లో రెపరెపలాడింది.. 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఊరూరా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, సచివాలయాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. భారతావని స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవటానికి ఎందరో మహానుభావులు అమరులయ్యారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ గణతంత్ర స్ఫూర్తిని పాటిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు, సమన్వయకర్త దొంతిరెడ్డి



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జె.ప్రసాదరావు



రాష్ట్ర డైరెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎక్సైజ్ సీఐ వీరాంజనేయులు

మంగళగిరి (తాడేపల్లి రూరల్): మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాలు నిర్వహించారు. కమిషనర్ హలీం బాషా జాతీయ జెండా ఎగరవేసి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు. నగరపాలక సంస్థ పరిధిలోని విశిష్ట ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అడిషనల్ కమిషనర్ శకుంతల పాల్గొన్నారు.

- రాష్ట్ర విపత్తుల సంస్థ ఎండీ రోణంగి కూర్మనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంస్థ ఈడీ నాగరాజు, ఏవో దీపక్, ఉద్యోగులు పాల్గొన్నారు..
- మంగళగిరి పరిధిలోని రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కమిషనర్ కార్యాలయంలో ఆ శాఖ డైరెక్టర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ జాతీయ జెండాను ఎగురవేశారు. విశిష్ట సేవలు అందించిన 140 మంది అధికారులకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. అదనపు కమిషనర్ దేవకుమార్, అధికారులు పాల్గొన్నారు.
- మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ వినోద్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణ ఎస్సై రవీంద్ర నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.
- మంగళగిరి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు దినేష్ రాఘవేంద్ర జాతీయ జెండాను ఎగరవేశారు. అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు.
- పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ కె.బాల గురవయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. సిబ్బంది నాగ చందు, విజయశ్రీ,, నిర్మలాదేవి, సుజాత శ్రీనివాసరావు పాల్గొన్నారు.
- బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు జాతీయ జెండాను ఎగరవేశారు. నాయకులు పారేపల్లి మహేష్, దానా గౌడ్ పాల్గొన్నారు.
- మంగళగిరి మాజీ సైనిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శంకర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. సభ్యులు సాంబశివరావు, బాలస్వామి, ముక్కంటి పాల్గొన్నారు.
- అంబేడ్కర్ ఆర్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగర పరిధిలోని అంబేడ్కర్ సెంటర్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ట్రస్టు సభ్యులు రామారావు, డేవిడ్, రామ్మోహన్ రెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవాలు

ఘనంగా గణతంత్ర దినోత్సవాలు

ఫిరంగిపురం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర దినోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ షేక్.షహేలా నర్గీస్, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ జాతీయ జెండాను ఎగుర వేశారు. వైస్ ఎంపీపీ జి.చంద్రం, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంఈవోలు షేక్.మహబూబ్‌సుబాని, రవికాంత్, షేక్.సుబాని, షేక్, ఖాసిం షాహిద్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ జె.ప్రసాదరావు, సీఐ రవీంద్రబాబు తమ కార్యాలయాల్లో, మార్నింగ్‌స్టార్ కళాశాలలో కరస్పాండెంట్ ఫాదర్ ఎం.బాలస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థులు గౌరవ వందనం చేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు గోల్డ్ మెడల్స్, బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ హరినాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ పాఠశాలలో హెచ్‌ఎం ఒట్టి, థెరీసమ్మ జెండాను ఎగురవేశారు. సిస్టర్ కె.నిర్మల మేరి జెండా వందనం చేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు.

తాడేపల్లిరూరల్: మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాలను ఆదివారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు జెండా వందనం చేశారు. దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ ప్రజలందరికి పార్టీ తరుపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

- తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద, బోసుబొమ్మ సెంటర్, గౌడ కల్యాణ మండపం సెంటర్‌లో పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, గాంధీ, సుభాష్‌చంద్రబోస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎండీ బాజీ, కరీంబేగ్, ఫ్రాన్సిస్, కల్యాణ్, ఎండీ సర్దార్, రఫీ, బాలస్వామి, ఆంజనేయులు, బాషా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.
- తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలో టీడీపీ కార్యాలయాలు, పలు ప్రాంతాల్లో టీడీపీ నాయకులు గణతంత్ర దినోత్సవాలను నిర్వహించారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకటరావు, రూరల్ అధ్యక్షుడు అమరా సుబ్బారావు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్ : తుళ్ళూరు మండలం వెంకటపాలెంలో చిగురు అనాథ ఆశ్రమంలో తాడేపల్లి రెవెన్యూ కార్యాలయం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం ఆదివారం నిర్వహించారు. తహసీల్దార్ సీతారామయ్య, సిబ్బంది గణతంత్ర దినోత్సవ ఆశయాలను చిన్నారులకు వివరించారు. నోట్‌పుస్తకాలు, ఇతర స్టేషనరీ, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఆర్ఐ వేదాంతరావు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని సీతానగరం, విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద విశ్వవిద్యాలయం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచార్య, మధుసూధనాచార్యులు మాట్లాడుతూ జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వేద విద్యార్థులు ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం గావించారని తెలిపారు. భారత రాజ్యాంగ గొప్పతనాన్ని వివరించామని చెప్పారు. పురాణం వెంకటాచార్యులు పాల్గొన్నారు.

తాడికొండ: ఎంపీడీవో కె.సమతావాణి, తహసీల్దారు కె.నాసరయ్య, తుళ్లూరు ఎంపీడీవో కానూరి శిల్ప, తుళ్లూరు తహసీల్దారు కె.సుజాత గణతంత్ర దినోత్సవం సందర్భంగా తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

- తుళ్లూరు సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ భాగ్యరేఖ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దారు రవిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.
- వీఐటీ ఏపీ విశ్వవిద్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా సైనిక సంక్షేమ బోర్డుకు రూ.2.50 లక్షల నగదు చెక్కును సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్.గుణశీలకు, విధి నిర్వహణలో చనిపోయిన వీఐటీ- ఏపీ బస్సు డ్రైవర్ రామినేని ప్రసాద్ కుటుంబ సభ్యులకు రూ.25 వేల చెక్కును అందజేశారు. వీసీ డాక్టర్ ఎస్‌వీ కోటారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డాక్టర్ ఎన్.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.
- రాయపూడిలోని సీఆర్డీఏ విద్యుత్ భవన్‌లో పర్యవేక్షక ఇంజినీర్ పి.సుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యనిర్వహణ ఇంజినీర్లు హరిబాబు, శ్రీనివాసరావు, సీనియర్ గణాంకాధికారి అజయ్‌కుమార్, స్థానిక ఏఈఈ చిలకరాజు పాల్గొన్నారు.
- మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ వైవీ ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ నాగ శ్రీనివాసరావు, ఫార్మసీ ప్రిన్సిపల్ ఎన్‌వీ రామారావు, డీన్‌లు పాల్గొన్నారు.



అంబేడ్కర్ ఆర్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు



జెండా వందనం చేస్తున్న జీయర్ వేద విద్యార్థులు



తాడికొండ ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి నివాళి



జెండావందనం చేస్తున్న కమాండెంట్, సిబ్బంది

మంగళగిరి (తాడేపల్లిరూరల్): మంగళగిరి నగరపరిధిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ నగేష్‌బాబు మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేసి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు, ఆర్‌ఐలు, అధికారులు పాల్గొన్నారు.



సీఆర్‌డీఏ కార్యాలయంలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ



వీఐటీ- ఏపీ వర్శిటీలో జిల్లా సైనిక్ వెల్ఫేర్‌కు నగదు చెక్కును అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్



జాతీయ జెండాను ఎగరేస్తున్న తుళ్లూరు ఎంపీడీవో శిల్ప



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ షేక్.షహేలా నర్గీస్, జెడ్పీటీసీ కత్తిరేణమ్మ



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చిన్నారులతో మాట్లాడుతున్న తాడేపల్లి తహసీల్దార్ సీతారామయ్య



నగరపాలక సంస్థ సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేస్తున్న కమిషనర్ అలీమ్‌బాషా



జెండా ఆవిష్కరిస్తున్న సబ్ రిజిస్ట్రార్ బాల గురవయ్య

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన

తాడికొండ: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేవారు. ఆదివారం తుళ్లూరు లైబ్రరీ కూడలిలో నిరసన నిర్వహించిన అనంతరం పలువురు మాట్లాడుతూ కేంద్రం ఏప్రిల్ 1 నుంచి అమలు చేసేందుకు యత్నిస్తున్న కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులను అణిచివేసి కార్పోరేట్లకు ఊడిగం చేసేందుకు కేంద్రం తీసుకొస్తున్న లేబర్ కోడ్‌లను కార్మికులందరూ సంఘటితమై తిప్పికొడతారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రవి, ఎం.భాగ్యరాజు, నాయకులు పేరం బాబురావు, రామారావు, ఆటో యూనియన్ నాయకులు హరి, నరేష్, రైతు సంఘం రాజధాని డివిజన్ నాయకులు గైరబోయిన నాగేశ్వరరావు, భవన నిర్మాణ సంఘం నాయకులు పూర్ణచంద్రరావు, బుజ్జి, జ్యోతి పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న సీఐటీయూ నాయకులు

ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

తాడేపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏపీ రైతు సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ట్రాక్టర్, బైక్ ర్యాలీ తాడేపల్లి పట్టణంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రాపు సూర్యనారాయణ, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు పాల్గొని, ర్యాలీని ప్రారంభించారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా పార్లమెంట్‌లో చట్టాలు చేస్తోందని విమర్శించారు. మాగంటి హరిబాబు మాట్లాడుతూ పార్లమెంట్‌లో వెంటనే మద్దతు ధర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. నూతన మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దు చేయాలని కోరారు. రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మోదుగుల శ్రీనివాసరెడ్డి, కాజా వెంకటేశ్వరరావు, వేముల దుర్గారావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, తుడిమెళ్ల వెంకటయ్య, పల్లెకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

మంగళగిరి (తాడేపల్లిరూరల్): రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని మంగళగిరి రూరల్ ఎస్ఐ వెంకట్ హెచ్చరించారు. ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్ఐ వెంకట్ మాట్లాడుతూ రౌడీ షీటర్లు అల్లర్లకు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీషీటర్లపై నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం చతికిలపడింది

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు

తాడికొండ: అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేక కూటమి ప్రభుత్వం చతికిలపడిందని వైఎస్సార్ సీపీ తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు అన్నారు. తుళ్లూరు, అబ్బరాజుపాలెం గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పార్టీకి నాయకులు, కార్యకర్తలే పునాదులు అని అన్నారు. గతాన్ని విడనాడి, చిన్నపాటి మనస్పర్థలను పక్కనబెట్టి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఎలాంటి ఆదరణ తగ్గలేదని, రాజధాని గ్రామాల్లో పర్యటిస్తుంటే తెలుస్తోందన్నారు. ఇక్కడ ప్రజల నుంచి లభిస్తున్న అనూహ్య స్పందన, ఆదరణే ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేఖతకు నిదర్శనమన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా గత ప్రభుత్వ హయాంలో జగనన్న అన్ని వర్గాలకు సమాన ఫలాలు అందిస్తే నేడు కొంతమంది కనుసన్నల్లో సంక్షేమం, అభివృద్ధి చిక్కుబడిపోయి పేదలకు అందని ద్రాక్షగా మిగిలిందన్నారు. త్వరలో గ్రామ, మండల స్థాయి కమిటీల నియామకం జరగనుందని, ఇందులో అందరి ఏకాభిప్రాయంతో గ్రామాల్లో పార్టీకోసం పనిచేసిన వారికి స్థానం కలిప్తామన్నారు. మండల మాజీ అధ్యక్షుడు బత్తుల కిషోర్, కొప్పుల శేషగిరిరావు, నాయుడు నాగేశ్వరరావు, కాకర్ల నాగేశ్వరరావు, డీజే శ్రీనివాసరావు, ఆరేపల్లి జోజి తుళ్ళూరు గ్రామ నాయకులు కంతేటి చిన వెంకటేశ్వర్లు, కంతేటి అశోక్, మేరిగ తిరుపతిరావు, మిట్టనోసుల కోటేశ్వరరావు, నేలపాటి నాగేంద్ర అబ్బరాజుపాలెం గ్రామ నాయకులు బండి ప్రసాద్, బండి జోషి పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు

ఎస్ఆర్‌ఎంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

తాడేపల్లిరూరల్: ఏపీ ఎస్ఆర్‌ఎం యూనివర్శిటీలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జాతీయ జెండాను ఎగురవేసి ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. యూనివర్శిటీ ప్రగతిని వివరించి ఉద్యోగులందరూ వర్శిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భారత్ తరుపున పారిస్ ఒలిపింక్స్‌కు హాజరయైన యూనివర్శిటీ విద్యార్థిని దండి జ్యోతికశ్రీ (రన్నర్)ను యాజమాన్యం రూ.20 లక్షల క్యాష్ అవార్డుతో సత్కరించింది. క్రీడల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి స్వర్ణ, రజిత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్న క్రీడాకారులకు క్యాష్ అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో తిరుపతి రుషేంద్ర, కొత్తపల్లి మోహిత్, ఇంటూరి వర్షిత్, తుమ్మల వెంకటసాయి హర్షిత్, అనుపోజు చరణ్ గణేష్, జి.సాయి మనిష్, ఎల్.చాతుర్య ఉన్నారు. ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఎస్ఆర్‌ఎం ఉద్యోగులు డాక్టర్ అరుంధతి, రేవతి బాలకృష్ణన్, లావణ్య, శంకర నారాయణలకు వీసీ మనోజ్‌కుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు.



జెండా వందనం చేస్తున్న వీసీ మనోజ్‌కుమార్ అరోరా

రాజ్యాంగ స్ఫూర్తి కలిగి ఉండాలి

మంగళగిరి(తాడేపల్లి రూరల్): రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పాల్గొని, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్ర పటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నెల 31న నవోదయ 2.0 ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో రాష్ట్రాన్ని అక్రమ మద్యం రహితంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విశిష్ట సేవలు అందించిన 140 మంది అధికారులకు ప్రశంసా పురస్కారాలు ప్రదానం చేశారు. అదనపు కమిషనర్ దేవకుమార్, జాయింట్ కమిషనర్లు నాగలక్ష్మి, అరుణరావు, అనసూయాదేవి, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.